క్లుప్తంగా

పలు గ్రామాల్లో వర్షం



అర్వపల్లిలో కురుస్తున్న వర్షం

అర్వపల్లి : అర్వపల్లితో పాటు మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండతో ఉన్న వాతావరణం సాయంత్రం ఒక్కసారిగా చల్లబడింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది

పాల సంఘం చైర్మన్‌గా గుండగాని వెంకన్న



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామ పాలఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం (మదర్ డెయిరీ) చైర్మన్‌గా గుండగాని వెంకన్న గౌడ్ 8వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కోడూరు గ్రామంలో పాలఉత్పత్తిదారుల సంఘం ఎన్నిక నిర్వహించారు. అలాగే డైరెక్టర్‌గా పోల్దాస్ మంగయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి పాల శీతలీకరణ కేంద్రం సూపర్‌వైజర్లు యల్లయ్య, విజయ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పేర్ల బుచ్చయ్య, మల్లయ్య, ఎల్. నాగయ్య, సంగు వెంకన్న, బాకు మల్లయ్య, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలి

నూతనకల్ : ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రేపాక లింగయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు వివిధ పాఠశాలల్లో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అక్టోబర్‌లో మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు సిద్దిక్‌పాషా, క్రాంతికుమార్, అబ్రహం, సుధాకర్, నకిరేకంటి వెంకన్న, భిక్షం, సాహెబ్ అలీ పాల్గొన్నారు.

కేజీబీవీకి ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అందజేత



ఫ్యాన్లు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి (కేజీబీవీ) హైదరాబాద్‌కు చెందిన హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం రూ.26వేల విలువగల 12 ఫ్యాన్లు, 15 ట్యూబ్‌లైట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు జి.శ్రీకాంత్, బి.జగదీశ్, శ్రీనివాస్, ప్రవీన్, మహేష్, భవాని, లింగరాజు, ప్రిన్సిపల్ శారద, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

హనుమంతుడికి పంచామృతాభిషేకం

కోదాడఅర్బన్ : పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి నిత్య కైంకర్యాలలో భాగంగా తెల్లవారుజాము నుంచే పంచామృతాభిషేకాలు, సింధూరాభిషేకం, ఆకుపూజ, పుష్పాలంకరణ, మహానివేదన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకుడు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు అశోక్, వెన్నెల, ఆకాంక్ష, వర్షిత్, వెంకట్, పద్మ, రమణ, సత్యం, గోపమ్మ, శ్రీకాంత్, శైలజ, బిందు, ఆలయ కమిటీ సభ్యులు రామారావు, కృష్ణమూర్తి, సత్యం, చారి పాల్గొన్నారు.

వంట గదులు లేక అవస్థలు

- ప్రభుత్వ పాఠశాలల్లో అసంపూర్తిగా వంట గదుల నిర్మాణాలు
- ఇబ్బందులు పడుతున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు

నాగారం : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అది అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోంది. విద్యార్థులకు సమయానికి మధ్యాహ్న భోజనం అందించాలనే లక్ష్యంతో ఏజెన్సీలకు వంట నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. కానీ మండలంలోని ఒకటి, రెండు పాఠశాలల్లో తప్పా మిగితా ఎక్కడా వంటగదులు లేవు. దీంతో మధ్యాహ్న భోజన వంట నిర్వహణ ఇబ్బందికరంగా మారుతోంది. అసలే వర్షాకాలం కావడంతో వానలు పడితే మధ్యాహ్న భోజన వంటలు ఎలా చేయాలనేది ప్రశ్నార్థకరంగా మారింది.

నాగారం మండలంలో ఇలా..

నాగారం మండలంలో 18 ప్రాథమిక, 1 ప్రాథమికోన్నత, 6 జెడ్పీహెచ్‌ఎస్, 1 ఆదర్శ పాఠశాల కలిపి మొత్తం 26 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో మొత్తం 2,180 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కాగా మండలంలోని 11 పాఠశాలల్లో వంటగదులు లేవు. మరో 4 పాఠశాలల్లో వంటగదులు నిర్మాణదశలో అసంపూర్తిగా ఉన్నాయి. పాఠశాలల్లో వంట గదులు లేకపోవడంతో వర్షం వస్తే కట్టెలు తడిసి వంట సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. కనీసం వంట సామగ్రిని భద్రపర్చుకునేందుకు కూడా గదులు లేవని ఏజెన్సీ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పసునూర్‌లో ఉన్న ఆదర్శ పాఠశాలలో 600 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇక్కడ వంటగది, పాఠశాలలో నిల్వ నీడలేకపోవడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాఠశాల ఆవరణలోని గోడ నీడకు, వర్షాలకు తడుస్తూ వంటలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన వంటగదులను ఏర్పాటు చేయాలని, తమ కష్టాలు తీర్చాలని ఏజెన్సీ నిర్వాహకులు కోరుతున్నారు.



పసునూర్ మోడల్‌స్కూల్‌లో వంటగదిలేక ఆరుబయట వంట చేస్తున్న సిబ్బంది



నాగారం ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న వంటగది నిర్మాణం



మోడల్‌స్కూల్‌లో వర్షానికి తడిసిన వంటచెరుకు

వంటగది నిర్మించాలి



ఆదర్శ పాఠశాలలో వంట గది లేకపోవడంతో వంట చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వర్షాలు వస్తే పొయ్యి, కట్టెలు తడిసి వంట చేయలేని పరిస్థితి ఉంది. వర్షాలు వచ్చినప్పుడు వంట సామగ్రి, కూరగాయలు, పప్పు తదితర వస్తువులు తడుస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలలో వంటగదిని నిర్మించాలి.

– అంజమ్మ, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు, పసునూర్

ఇందిరమ్మ కాలనీని పట్టించుకోని గత పాలకులు

- మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

సూర్యాపేట : పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ గత పాలకుల కాలంలో నిర్లక్ష్యానికి గురైందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని అక్కడి ప్రజలు ఇటీవల మంత్రికి విన్నవించడంతో ఆయన స్పందించి సీసీ రోడ్ల నిర్మాణం , మౌలిక వసతుల కల్పన పనులు చేయిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను మంగళవారం ఆయన ఇందిరమ్మ కాలనీకి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో ఇంకా ఏమైన సమస్యలు ఉన్నాయా అని అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డ్రెయినేజీలు నిర్మించాలని ప్రజలు కోరడంతో త్వరలోనే పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహజన్, మున్సిపల్ కమిషనర్ పి. రామానుజులరెడ్డి, ఈఈజీకే డి.ప్రసాద్, డీఈ సత్యరావు, ఏఈ సుమంత్, మడ్డి శ్రీనివాస్‌యాదవ్, కడారి సతీష్‌యాదవ్, గుండగాని నాగభూషణం, మద్దూరి కుమార్, సాయి ప్రణయ్, మచ్చ రాము, బొడ్డు దుర్గ్య, కొండేటి ఏడుకొండలు, నవిలే విజయ్, చింత లింగయ్య, ఈదుల లక్ష్మయ్య, కోతి నాగయ్య, దొంతుల ఉపేందర్ పాల్గొన్నారు.



సూర్యాపేటలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1లో వేసిన రోడ్డును పరిశీలిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

యూత్ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ

సూర్యాపేటటౌన్ : నెహ్రూ యువ కేంద్రం, నల్లగొండ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ యూత్, స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 12న సూర్యాపేటలో నిర్వహించే యువ ఉత్సవ్ పోస్టర్‌ను మంగళవారం జిల్లా కేంద్రంలో విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ ఉత్సవ్‌లో డ్రాయింగ్, వ్యాసరచన, మొబైల్ ఫొటోగ్రఫీ, వకృత్వ, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం యూత్ అధికారి ప్రవీణ్‌సింగ్, కొండా నాయక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పెన్‌పహాడ్ : నారాయణగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు నారాయణ మాధవరెడ్డి(44) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. దీంతో అతడి మృతదేహానికి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా గ్రామానికి చెందిన నిమ్మల వెంకటయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా అతడిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్ మండలి మల్లయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడి నాగయ్య, కొండ జానకిరాములు, మండలి కృష్ణ, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ లింగారెడ్డి, బొల్లెద్దు వినయ్, మామిడి సతీష్, జగన్, యశ్లెంల నగేష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి

ప్రతి ఇంటికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు



సమ్మేళనంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

నాగారం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మేరా బూత్ సబ్సే మజ్బూత్ (అన్ని బూత్‌లలో కంటే నా బూత్ శక్తివంతమైనది) అనే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకపోతుందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ, మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, బీజేపీ మండల విస్తారక్ బ్రహ్మదేవర రత్నాకుమారి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కడారి సుజాత, దేశగాని నర్సయ్య, నాగు వెంకన్న, ఆలకుంట్ల బాలక్రిష్ణ, రాములు, పల్సం సైదులు, లక్ష్మీనారాయణ, గిరిప్రసాద్, ఎల్లాచారి, సోమేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు వై.దీన్‌దయాళ్ కోరారు. మంగళవారం మాలిపురం గ్రామంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూల వెంకట్‌రెడ్డి, సోమయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల పాఠశాల తనిఖీ

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు ప్రతి ప్రశ్నకు జవాబు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వర్దెల్లి పద్మలీల, ఉపాధ్యాయులు చింతారెడ్డి రామలింగారెడ్డి, ఎర్రంశెట్టి ఉపేందర్ పాల్గొన్నారు.



టేకుమట్ల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

తుంగతుర్తి : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తెలంగాణ సంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో తెలంగాణ సంస్కృతిక సారథి బృందం ఆధ్వర్యంలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సాంస్కృతిక సారథి సభ్యులు గంట భిక్షపతి, మాగి శంకర్, వేముల శ్రవణ్, ఈర్ల సాయి, పల్స నిర్మల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, ఇందిరా ప్రియదర్శిని, గ్రామస్తులు పాల్గొన్నారు.

హరితహారాన్ని విజయవంతం చేయాలి

అర్వపల్లి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. మంగళవారం నాణ్యతండాలో సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో తెలంగాణకు హరితహారం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆట పాటల ద్వారా చైతన్య పర్చారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమళ్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, మల్లెపాక ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



బండరామారంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాబృందం సభ్యులు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

అర్వపల్లి : తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. హరితహారంలో భాగంగా కుంచమర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ. రవీందర్‌రెడ్డి, దుబ్బాక యల్లంరాజు, కోఆర్డినేటర్ ఎండీ. గౌసుద్దీన్, ఎఫ్‌ఏ ఎం.ఏడుకొండల్, మన్నె మౌనిక, లింగరాజు, సుహాసిని, జాని, భాగ్యమ్మ, వీరస్వామి పాల్గొన్నారు.



కుంచమర్తిలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మన్నె రేణుక, సర్పంచ్ ఉగ్గం ఉపేంద్ర

కొనసాగుతున్న జీజేఆర్ కప్ పోటీలు



మొగ్గయ్యగూడెంలో జీజేఆర్ కప్ పోటీల్లో పాల్గొన్న మహిళలతో వేమన్‌రెడ్డి

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న జీజేఆర్ కప్ పోటీలు మంగళవారం మండల వ్యాప్తంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ముగ్గుల పోటీలు, టెన్నిస్ ఆటలు నిర్వహించారు. మండల పరిధిలోని మొగ్గయ్యగూడెం, భీమ్లాతండాలో జరుగుతున్న క్రీడ పోటీలను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి తనయుడు వేమన్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరావతు కుమారి బాబు నాయక్, జెడ్పీటీసీ సభ్యుడు భుక్యా సంజీవ్‌నాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

తిరుమలగిరి : పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.



నెల్లిబండ తండాలో పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

భానుపురి : తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టపల్లి రాముయాదవ్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం రాత్రి స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కొమురయ్య చిత్రపటానికి యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం, యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు వసంత సత్యనారాయణపిళ్ళై, మల్లయ్య, శ్రీను, నారబోయిన వెంకట్, మన్నే యాదగిరి, నాగయ్య, మహేష్, వెంకటేశ్వర్లు, నర్సయ్య, దశరథ, కంబాలపల్లి శ్రీను, వెంకటేశ్వర్లు, దేవరాజు, బయ్య మల్లికార్జున్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని తిరుమలగిరిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, శ్రీలత, సరిత, మేనేజర్ బుచ్చిబాబు, ఖదీర్ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

తొండ గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో కొమురయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, ఉప్పలయ్య, ఎక్బాల్, ఫయాజ్, మల్లయ్య, అశోక్, సైదులు, వెంకటయ్య, సైదులు, సోమయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్, మొగిలి ప్రసాద్, రవి, పాపయ్య, సైదులు, నాగరాజు, అశోక్, గణేష్, తదతరులు పాల్గొన్నారు.

జీఎంపీఎస్ ఆధ్వర్యంలో..

దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను జీఎంపీఎస్ ఆధ్వర్యంలో తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య, పత్తేపురం యాదగిరి, రాంప్రభు, లింగయ్య, యాకయ్య, అబ్రహం, రాములు, సోమయ్య, సత్యనారాయణరెడ్డి, సాంబయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తొలి తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన ధీరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. అతడి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు గుండాల లింగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, భూతం వీరయ్య, వల్లపు కళింగం, వల్లపు అవిలయ్య, గజ్జి యాకయ్య, కాడబోయిన మల్లేష్ యాదవ్, కోడి కిష్టయ్య, కోడి లింగయ్య, వల్లపు సందీప్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకుడు పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు జె.వెంకన్న, శ్రీను, భాగ్యమ్మ, ధనమ్మ, ప్రమీల, నరేష్, జానీ, సైదులు, శ్రీను, మధు, లలిత, యాకయ్య, మంగమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కూసు సైదులు, బొజ్జ శ్రీనివాస్, మందడి చంద్రారెడ్డి, బొజ్జ నాగయ్య, కట్ట చంద్రారెడ్డి, బాణాల మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు



తిరుమలగిరిలో..



తుంగతుర్తిలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు



తిరుమలగిరిలో కొమురయ్య ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న నాయకులు



మద్దిరాలలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నూతనకల్ : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మండిపోతున్న కూరగాయల ధరలు

- పెరిగిన రేట్లతో కూరగాయలు కొనలేక పేదల విలవిల
- ధరలు అదుపు చేయాలని ప్రజల వినతి

అర్వపల్లి : ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు కూరగాయలు కొనలేని విధంగా మారింది. ఇలాంటి ధరల పెరుగుదల గతంలో ఎన్నడూ రాలేదని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదిహేను రోజులుగా పెరుగుతూ వస్తున్న ధరలు ఇప్పుడు ఆకాశాన్నంటాయి. టమాట, పచ్చిమిర్చి కొనలేని పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా నియోజకవర్గంలోని అర్వపల్లి, తిరుమలగిరి తదితర మండలాల్లో కూరగాయల సాగు ఎక్కువగా ఉంటుంది. అయితే మండే ఎండల మూలంగా ఈసారి కూరగాయల సాగు తగ్గింది. దీంతో పాటు పైనుంచి కూరగాయల ఎగుమతి కూడా తగ్గడంతో ఈ పరిస్థితి నెలకొంది. టమాట పది రోజుల కిందట అర్వపల్లి మార్కెట్లలో కిలో రూ.40 ఉండగా ప్రస్తుతం రూ.100కు పైగానే చేరింది. అలాగే పచ్చిమిర్చి కిలో రూ.50 వరకు ఉండగా ఇప్పుడు కిలో రూ. 160 వరకు చేరింది.

తగ్గిన కూరగాయల కొనుగోళ్లు..

ధరలు పెరగడంతో కూరగాయల కొనుగోళ్లు నియోజకవర్గవ్యాప్తంగా తగ్గిపోయాయి. రెండు జాతీయ రహదారులపై ఉన్న అర్వపల్లి, మున్సిపల్ కేంద్రమైన తిరుమలగిరిలో ప్రతిరోజూ హోల్‌సేల్, రిటేల్ అమ్మకాలు జరుగుతుంటాయి. అయితే ధరల పెరుగుదలతో అమ్మకాలు తగ్గాయి. బీరకాయ కిలో మొన్నటి వరకు రూ.60 ఉండగా ప్రస్తుతం రూ.100కు పైగానే చేరింది. అలాగే దొండకాయ కిలో రూ. 20 ఉండగా ప్రస్తుతం రూ.60 వరకు పెరిగింది. దోసకాయ కిలో రూ. 30 ఉండగా ప్రస్తుతం రూ. 80 పైగానే చేరింది. ఈ విధంగా పెరిగిన ధరలతో అమ్మలేక వ్యాపారులు, కొనలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కూరగాయల ధరలు తగ్గేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అర్వపల్లిలోని మార్కెట్

ధరల పెరుగుదలతో కొనుగోళ్లు తగ్గాయి



కూరగాయల ధరలు ఆకాశాన్నంటడంతో ప్రస్తుతం కొనుగోళ్లు తగ్గాయి. దీంతో హోల్‌సేల్, రిటేల్ అమ్మకాలు కూడా తగ్గించాం. ఒక్కసారిగా ధరలు కిలో రూ.100కు పైగా కావడంతో అమ్మలేకపోతున్నాం. ఎండలు విపరీతంగా ఉండటంతో కూరగాయల సాగు తగ్గింది. కూరగాయల ఎగుమతి కూడా తగ్గింది.

– అనురాధ, హోల్‌సేల్ కూరగాయల వ్యాపారి, అర్వపల్లి

కొనలేక పోతున్నాం



పది రోజుల కిందటి వరకు కూరగాయల ధరలు మామూలుగానే ఉన్నాయి. ప్రస్తుతం ఒక్క సారిగా పెరిగాయి. టమాట కిలో రూ.100, పచ్చిమిర్చి కిలో రూ.160 వరకు కావడంతో కొనే పరిస్థితి లేదు. కూరగాయలు కొనాలంటేనే భయమేస్తోంది.

– గుండా శ్రీనివాస్, రామన్నగూడెం

7న కలెక్టరేట్ ఎదుట ధర్నా

మోతె : సూర్యాపేట జిల్లా కేంద్రంలో జూలై 7న కలెక్టరేట్ ఎదుట నిర్వహించ తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ అనుబంధ సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఒగ్గు సైదులు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో రెండు కార్మిక శాఖ కార్యాలయాలు ఉన్నా వాటిలో అవినీతి రాజ్యమేలుతోందని పేర్కొన్నారు. కార్మిక శాఖ కార్యాలయాలు అవినీతిపరులకు అడ్డాగా మారాయని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్మిక శాఖ కార్యాలయాల్లో దళారులు అవినీతికి పాల్పడటాన్ని నిరసిస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతున్నట్లు ప్రకటనలో తెలిపారు.

ఆలయంలో అన్నదానం

చిలుకూరు : మండల కేంద్రంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం సర్పంచ్ కొడారు బాబు దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా చిలుకూరు కాలువ ఒడ్డున గల ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం చేశారు.